

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
8 పేజీలు | సోమవారం | నవంబర్ 20,2023 | www.navatelangana.com

ఉమ్మడి రాష్ట్రంలో
పాలమూరు ఆకలి రాజ్యమే

- దోపిడి తప్ప నాయకులకు కనబడని బాధలు
- గంజి కేంద్రాలు కాంగ్రెస్ సిగ్గుమాలిన పాలనకు నిదర్శనం
- సాగులో లక్ష్యాన్ని సాధించిన తెలంగాణ
- కొల్లాపూర్ ,నాగర్ కర్నూల్ లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్













నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తొమ్మిదేళ్ల క్రితం 50 సంవత్సరాల చరిత్ర తీస్తే పాలమూరు చరిత్ర అంతా ఆకలి చావులం వలసల బతుకులు. దోపిడి స్వార్థ రాజకీయాలు తప్ప ప్రజల కోసం పనిచేసిన నాయకులు కనబడే వారు కాదు. జొన్నలు రాగులు పండే దశ నుండి లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం దిగుబడి వచ్చేవరకు పాలమూరు చేరుకున్నదని కొల్లాపూర్ ,నాగర్ కర్నూల్ , అలంపూర్ , కల్వకుర్తి నియోజక వర్గాలల్లో ప్రజా ఆశీర్వాద సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పాలన ఎలా ఉండేదో ఈ ప్రాంతం ప్రజలకు తెలుసునని ఆయన గుర్తు చేశారు. సాగులో లక్ష్యాన్ని సాధించిన తెలంగాణ భవిష్యత్తులో ఇతర రంగాలపై దృష్టి సారిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ఎలు బడిలో నక్సలైత ఉద్యమాలు ఎన్కౌంటర్లు ప్రజల హత్యలు తప్ప ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు. సాగుకు పెద్దపీట వేస్తే తెలంగాణలో రెండు రూపాయల కిలో బియ్యం ఇవ్వాల్సిన కర్మ ఎందుకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. వీపనగండ్ల ,చిన్నంబావి, పెద్ద కొత్త పల్లి ,ఒంటి మండలాల పరిధిలో వేలాదిమంది వలస బాట పట్టే వారిని గుర్తు చేశారు ఇప్పుడు పక్క రాష్ట్రం నుండి బతుకుదెరువు కోసం తెలంగాణకు వస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి కొల్లాపూర్ ప్రాంతంలోనే 1,25,000 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని అన్నారు. మంచినీళ్లు ఇవ్వలేని కాంగ్రెస్ నాయకులు ఓటు అడగడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం లో ఏమి వరుగబెట్టారని ఆయన ప్రశ్నించారు. ఓట్ల కోసం కాదు ఈ ఎన్నికలలో పోరాటం ఇమిడి ఉన్నదని అన్నారు. 9 ఏళ్ల కాలంలో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలబెట్టామన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే మహబూబ్నగర్ జిల్లాలో 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన భరోసా వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో మూడవసారి జరుగుతున్న ఎన్నికలలో టిఆర్ఎస్ కు పెద్ద పీట వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల మేలుకోరేది అయితే ఎన్టీ రామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇవ్వాల్సిన అవసరం ఎందుకొచ్చిందో చెప్పాలన్నారు. పీసీసీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్రంలో మూడు గంటలే విద్యుత్ అవసరమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ తొలగిస్తే మళ్లీ దళారుల రాజ్యం రాక తప్పదని ఆయన అన్నారు. నెల రోజుల్లోనే నాగర్‌కర్నూల్ పట్టణానికి ఇంజనీరింగ్ కాలేజీ ఉత్తర్వులు జారీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. విజ్ఞత కలిగిన ఓటర్లు మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. బహిరంగ సభకు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి, ఎంపీ రాములు, జడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి, డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి, బైకాని శ్రీనివాస్ యాదవ్, హనుమంతరావు ,మర్రి జమున ,కల్పనా, భాస్కర్ గౌడ్ కిరణ్, మర్రి శశిధర్ రెడ్డి ,తదితరులు హాజరయ్యారు.

సీపీఐ(ఎం) నుంచి పాన్‌గల్ మండల కార్యదర్శి బహిష్కరణ



నవతెలంగాణ- వనపర్తి

భారతం కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వనపర్తి జిల్లా కమిటీ సభ్యుడు, పానగల్ మండల కమిటీ కార్యదర్శి గోపాల దేవేందర్ ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం మూలంగా దేవేందర్‌ను బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కొనసాగుతున్న ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణ తరగతులు

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేట నియోజక వర్గాలతో పాటు కల్వకుర్తి జడ్చర్ల నియోజకవర్గకు ఎన్నికల విధుల నిర్వహణకు కేటాయించిన పీఓలు, ఏపీఓలకు మాస్టర్ ట్రైనర్లతో రెండో విడత శిక్షణ ఇవ్వనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ తెలిపారు. ఆదివారం ట్రైనింగ్ నోడల్ అధికారి నర్సింగరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి పత్య నాయక్, మాస్టర్ ట్రైనర్లతో చర్చించి ట్రైనింగ్ షెడ్యూల్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 21వ తేదీన కొల్లాపూర్ నియోజక వర్గానికి కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులకు నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు, కొల్లాపూర్ నియోజకవర్గం కేటాయించిన సహాయ ప్రిసైడింగ్ అధికారులకు కలెక్టరేట్ సమావేశం మందిరంలో మధ్యాహ్నం 2: గంటల నుండి 5:30 గంటల వరకు.నాగర్కర్నూల్ నియోజక వర్గానికి కేటాయించిన ప్రిసైడింగ్ అధికా రులకు 21వ తేదీన సైన్స్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల శ్రీపురం రోడ్డులో ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు. 22వ న నాగర్ కర్నూల్ నియోజక వర్గానికి కేటాయించిన సహాయ ప్రిసైడింగ్ అధికారులకు 22వ తేదీన ఉద యం 9:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు.అచ్చంపేట నియోజకవర్గానికి కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులకు 22వ తేదీన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు. అచ్చంపేట నియోజకవర్గానికి కేటాయించిన సహాయ ప్రిసైడింగ్ అధికారులకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో 22వ తేదీ మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు.కల్వకుర్తి నియోజకవర్గం కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులకు 25వ తేదీన కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎల్ఐసి ఆఫీస్ పక్కన ఉదయం 9:30 గంటల నుండి మధ్యా హ్నం 2:00 గంటల వరకు, కల్వకుర్తి కేటాయించిన సహాయ ప్రిసైడింగ్ అధికారులకు కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 25వ తేదీన మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు రెండో విడత ఎన్నికల శిక్షణా తరగతులు జరగ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ వినియోగం సదుపాయం కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి : స్వాతి రెడ్డి

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 7 లో ఆదివారం ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలో మరియు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేసి ఎస్. రాజేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదని 9 సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు జిల్లా కేంద్రంలో నియోజక వర్గంలో ఎస్. రాజేందర్ రెడ్డి చేశారని అన్నారు.గత ప్రభుత్వాలు 50 సంవత్సరాలు నుండి చేసింది ఏమీ లేదని అతి తక్కువ కాలవ్యవధి 9 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా కేంద్రంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు ఎస్. రాజేందర్ రెడ్డి చేశారని అన్నారు. మూడోసారి రాజేందర్ రెడ్డి నీ గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని స్వాతి రెడ్డి ఎన్నికల ప్రచారంలో ప్రజలను కోరారు. పేట మండల పరిధిలోని కొల్లంపల్లి గ్రామ శివారులో గల హజ్రత్ సయ్యద్ అహ్మద్ ఖాతాల్ హుస్సేనీ దర్గాలో నిర్వహించిన సర్వధర్మ సమ్మేళనంలో నారా యణపేట ఎమ్మెల్యే నియోజకవర్గం అభ్యర్థి ఎస్. రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటే అని అన్నారు. భగవద్గీత, ఖురాన్, బైబిల్ అన్ని మత గ్రంథాలు ఒకటేనని అందులో ఉన్న సారాంశం అంతా ఒకటేనని మానవులంతా సమానమే అని అన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | నవంబర్ 20,2023 | www.navatelangana.com

గ్రామీణ వైద్యులకు అండగా ఉంటా : యెన్నం



మహబూబ్‌నగర్ : మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత వైద్యులకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీకు అన్ని రకాలుగా అండగా ఉంటా అని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు రూపొందించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నతమైన వైద్యం అందించేందుకు సరియైన ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండి మీ అందరి కి సహకరిస్తూ మహబూబ్ నగర్ అభివృద్ధి చేసుకొందామని, మీ అందరూ కాంగ్రెస్ పార్టీ కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల టీ. రాజేందర్ రెడ్డి, గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వీవీ చారి , ఎస్. ఉదయభాస్కర్, గోనెల శ్రీనివాసులు, గ్రామీణ వైద్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కి ఓటేస్తే..
గ్రామాలన్నీ చీకటిమయం

- జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి



మిడ్జిల్ : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంటు లేక గ్రామాలన్నీ చిమ్మ చీకటి అవుతాయని, వ్యవసాయానికి విద్యుత్ రాక పంటలు ఎండిపోతాయని, అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలందరూ అండగా ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. 3 గంటల కరెంటు ఇస్తమంటున్నా కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చక కొత్త పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జక్కా సత్య నారాయణ, మల్లెపోగుమహేష్, మల్లెపోగుశివ, కె.రాఘవేందర్ మునవర్, గొడుగు బాల స్వామి, ఉమ్మెంతల లింగం, జంగీర్, దేవయ్య, సంపంగి రామ చంద య్యా, చంద్రయ్య బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారిని బీఆర్ ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ బరిగెల సుదర్శన్, సర్పంచ్ ల సంగం మండల అధ్యక్షులు జంగా రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, కుమార్, నరేష్, రాజు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



బాలానగర్ : రాజాపూర్ మండలంలోని కుచ్చరకల్ గ్రామంలో అల్లే జీవన్(30)ఆకస్మతుగా ఆదివారం మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే . లక్ష్మారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని సి ఎల్ ఆర్ యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధా రాణి ఆనంద్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ బోయ శ్రీశైలం,వార్డ్ మెంబెర్స్ .రాములు,శివలింగం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణయ్య, పాంఢ్రయ్య, రాజాపూర్ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి . శ్రీనివాస్, రాధాకృష్ణ, అల్లే నరసింహులు, పెద్ద నరసింహులు , నర్సింహులు , హనుమంతు, చెన్నయ్య, యాదయ్య శ్రీను ,వెంకటయ్య, సత్తయ్య ,నరేష్, గ్రామ యూత్ వింగ్ ఉపాధ్యక్షులు శ్రీహరి, సుదర్శన్, అభిజ్ఞాన్ గౌడ్, శ్రీకాంత్ , యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం ..

రాజాపూర్ : మండలంలోని ఖానాపూర్ గ్రామనికి చెందిన బొక్క నర్సిములు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5000/-లు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అజమోని వెంకటయ్య, రామలింగం, శివరాములు, రవి,జంగయ్య, రాములు, బీఆర్ఎస్ నాయకులు, యువసేనసభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వేలాది మందికి స్థానికంగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ధ్యేయమని... అమరరాజా లిథియం అయాన్ గిగా పరిశ్రమ లాంటివి మరో 10 తీసుకువచ్చి అనేక మందికి ఉద్యోగాలు వచ్చేలా చేస్తామని మహబూబ్ నగర్ అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో... ఆ సంఘం అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ గెలుపునకు ఏకగ్రీవంగా మద్దతును ఇస్తున్నట్లు ప్రకటించింది. టీఎఫ్.టీ.యూ అధ్యక్షుడు ఎస్ఎం ఖలీల్, కార్యవర్గం మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ... ఎంతో ప్రతిష్టాత్మకమైన లిథియం అయాన్ గిగా పరిశ్రమను మహబూబ్ నగర్ తీసుకు వచ్చామని, పదివేల మందికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తు న్నామని అన్నారు. వలస వెళ్లకుండా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పేదలను అన్ని విధాలా ఉన్నత స్థానానికి తీసుకురావడమే తమ ధ్యేయమని అన్నారు. నియోజకవర్గంలో అన్ని సంఘాలకు స్థలాలు నిధులు ఇచ్చి భవనాలు నిర్మించుకునేలా చేసినట్లు పేర్కొన్నారు. ఐదు అంతస్తుల్లో నిర్మితమవుతున్న వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు వేగంగా జరుగుతు న్నాయన్నారు. వచ్చే ఏడాది నుంచి అన్ని సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఇక్కడే లభిస్తాయని ఇకపై హైదరాబాదు వెళ్లాల్సిన అవసరం ఉండదని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి బీజేపీ తరఫున రెండు నెలలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మతకలహాలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడని ఆరోపించారు. తను గత పదేళ్లుగా ఇక్కడి ఎమ్మెల్యేగా ఉండగా... మతకలహాలకు తావే లేకుండా చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఒకటై తనపై పోటీ చేస్తున్నారని... అయినా నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో లక్ష ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు, గ్లాస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చక్రవర్తి, పట్టణ పేదల సంఘం అధ్యక్షురాలు జుబేదా ఖాతున్ తమ సంఘాల తరపున మంత్రికి ఏకగ్రీవంగా మద్దతు నిస్తున్నట్లు ప్రకటించారు. టీ.ఎఫ్.టీ.యూ కార్యదర్శి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి



మిడ్జిల్ : వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని, వృద్ధులకు ,వితంతులకు వచ్చే నెల నుంచి రూ.4000ల పింఛన్ అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, మండలంలోని వివిధ గ్రామాలతో పాటు తండాలలో చౌటకుంట తండా, గ్రామపంచాయతీ పరిధిలోని రాయినోని కుంట, గొల్లోని కుంట తండాలలో, జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులతో ఆయన మాట్లాడుతూ చదువుకున్న తమ పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా పిల్లల చావులకు కారణమైనటువంటి ఈ బీఅర్ఎస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గిరిజనులందరూ మద్దతు నిల్వాలని కోరారు. మహిళలందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతుబంధు ప్రతి సంవత్సరం రూ. 15000లు, ఉపాధి కూలీలకు రూ.12,000ల పెట్టుబడి సాయం , రూ.500 కి గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి పథకం ద్వారాప్రతి మహిళకు రూ.2500 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఆరు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు, 18 సంవత్సరాల దాటిన ప్రతి యువతకు ఎలక్ట్రిసిటీ స్కూటీ అందజేస్తామని హామీ ఇ చ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఎండీగౌస్, సర్పంచులు జంగయ్య, భాస్కర్ నాయక్, ఉప సర్పంచ్ మమత జగదీశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, నాయకులు రఘుపతి రెడ్డి, ఉస్మాన్, శ్రీనునాయక్, ప్రేమ్ రాజు, బంగారు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థికసాయం



రాజాపూర్ : మండలకేంద్రానికి చెందిన కీ.శే బోయ మన్యమయ్య కుమార్తె అఖిల వివాహానికి రూ.10,000 రూపాయలను బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. అలాగే మండలంలోని కల్లేపల్లి గ్రామపంచాయతీలో బండ శెంకరయ్య కుమార్తె సంగీత వివాహానికి రూ.10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించారు. ఆయా కార్యక్రమాల్లో రాజాపూర్ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ అన్మగళ్ళ నర్సిములు, ఉప సర్పంచ్ అల్లె శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ అల్లె తిరుపతయ్య, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, వార్డు సభ్యులు వనపర్తి సత్తయ్య సున్నం శ్రీనివాస్, నాజీమ్ బేగ్, బైండ్ల నర్సింహ, నరేష్, గుమ్మడవెల్లి అచ్చయ్య, అభిమన్యు యువసేన నాయకులు పాలకొండ నవీన్, రాజు,సర్పంచ్ బాలమని శ్రీశైలం, ఎంపీటీసీ రఘునందన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పర మేష్, రాంగోపాల్, మున్న, బాండ శ్రీను, శ్రీకాంత్, మోహన్, మాధవ చారి, వెంకట్ రెడ్డి. రాజు, శ్రీను, హరీష్ బాబు, ప్రతాప్, శివ, శ్రీకాంత్, రాజు , బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
గద్వాల,నారాయణపేట
సోమవారం | నవంబర్ 20,2023 | www.navatelangana.com

శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి : ఎస్ఐ



కోస్గి : ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో కేంద్ర బలగాలతో మున్నూరు వీధి, హరిజనవాడ, బాహార్ పేట్, హోట్కార్ వీధిలలో ఫ్లాగ్ మార్చ్ చేట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలను చేపడుతున్నామని, ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందస్తు గుర్తించి బైండోవర్ చేయనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- బీఆర్ఎస్ నాయకులు



ఊట్కూర్ : మక్తల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా తామంతా కలిసికట్టుగా పనిచేయాలని ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి , బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు జగదీష్‌గౌడ్, ఊట్కూర్ ఉపసర్పంచ్ హిబాతుల్ రహిమాన్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని శ్రీనివాస్ కాలనీ గాంధీ నగర్ గుంతల్ గెరిలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ ఎస్ మేనిఫెస్టో , ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఊట్కూర్ టౌన్ బీఆర్ ఎస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ (కల్వాల్ సమీ), ఆనంద్, తరుణ్, నాసిర్ ఖాన్ , వార్డ్ మెంబర్ షమీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



ఊట్కూర్ మండలంలోని పెద్ద పొర్ల గ్రామంలో దాదాపు 40 మంది యువకులు మక్తల్ బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికీ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, పెద్ద పొర్ల గ్రామ బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

- సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు

ఊట్కూర్ : బీజేపీ, బీఆర్ఎస్ ఫాసిస్ట్ నియంతృత్వ పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా డివిజన్ నాయకులు సిద్ధూ, పొర్ల నరసింహ, బాలకృష్ణ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని బిజ్వర్ గ్రామంలోని బీసీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాల్‌పోస్టర్స్, ఎన్నికల కరపత్రం ఇంటింటికీ పంపిణీ చేశారు. బీసీ కాలనీ కూడలిలో వారు మాట్లాడుతూ అధికార పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేర్చక ముందే మూడోసారి తిరిగి అధికారం కోసం కొత్త హామీలను ఇవ్వడం సరైందికాదన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలపై ఎమ్మెస్పీ చట్టం తీసుకురావాలని, పేదలకు ఇల్లు , ఇంటి స్థలం ఇవ్వాలని, విద్యార్థులకు ఉపాధి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, పొర్ల రాము, కోతి అంజి , తిమ్మప్ప , నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



అన్నీ వర్గాల ప్రజలకు అండగా బీఆర్ఎస్

- డీఆర్ విజయ్ కుమార్





ధరూర్ : అన్నీ వర్గాల ప్రజలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని డీఆర్ విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేసే నాయకుడు మన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నే మరోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అన్ని వర్గాలు అభివృద్ధి జరగాలంటే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గెలిపే లక్ష్యంగా ముందుకు వెళ్తూ బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలను గ్రామంలో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ని,గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణన్నను ఓటేసి గెలిపించాలని కోరారు. అలాగే కేటీదొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటాపురం గోపి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మమ్మ , ఎంపీటీసీ దౌలన్న బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్ నాయుడు, తిరుమల్ రెడ్డి,విక్రమ్ సింహారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి ,ఆచారి, చిరు, రామన్న, గోవిందు, రాములు, సత్యన్న, శ్రీనివాసులు, సత్యన్న, లాజరు, గోవర్ధన్, తిమ్మప్ప,ఇదన్న, ఏసన్నా, దాసు. రాజు, యేసు రత్నం, రమేష్, మహేష్, నాగరాజు, యూత్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ స్మాట్, వీరేష్, రాజు, నర్సింహా,దర్శల్లి, శివ, పరుశురాం,రాజు కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీదొడ్డి మండలంలోని మైలగడ్డ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో చేరారు. వారికీ ఎమ్మెల్యే అభ్యర్థి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, శేఖర్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గట్టు మండలంలోని చాగదొని గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్ నాయకులు గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గుడిసె మహేష్, గుడిసె తిమ్మప్ప , శేషాద్రి ,సోమన్న, లింగన్న ,వెంకటేష్ , పరమేష్ ,గాలెన్న ,రాముడు , చిన్న తిమ్మప్ప , మునియప్ప , తిమ్మప్ప , హనుమంతు, రంగన్న , వీరేష్ , నరేష్ , చిన్న వీరేష్, శేఖర్ ,నరసింహులు, తెలుగు రాముడు, తెలుగు పెద్ద కర్రన్న , చిన్న కరెన్న , పెద్ద మారెప్ప, భూపాల్ , వడ్డె సుధాకర్ , మధులతోపాటు మరో 60 మంది బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడ్, బీఆర్ఎస్‌నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మునిచంద్ర గౌడ్, చంద్రశేఖర్, రామాంజనేయులు, దౌలన్న, లక్ష్మన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం

- 17,18వ వార్డ్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం





ధరూర్ / గట్టు : గద్వాల పట్టణంలోని 17,18వ వార్డ్ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలతో కలిసి ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, బడుగు,బలహీన వర్గాల బిడ్డగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే గట్టు మండలంలోని సోంపురం, కుచినెర్ల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు,టిజెఎస్ ఆలూరు ప్రకాష్ గౌడ్, సీపీఐ ఆంజనేయులు, నల్లారెడ్డి, యూసుఫ్, ఇషాక్, మాల మహానాడు శ్రీనివాసులు, హఫీజ్,గడ్డం శ్రీను, వెంకటస్వామి గౌడ్,జనార్ధన్ గౌడ్, నర్సన్‌గౌడ్, పర్టిలేజర్ రాఘు,గుడ్డెందొడ్డి ఎల్లప్ప, మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప, భాస్కర్ యాదవ్, నాగేంద్ర యాదవ్, తుమ్మల నరసింహ, గంజిపేట్ తిమ్మన్న, జహంగీర్, తిమోతి, గోపాల్ వర్మ, రాంపురం రాఘు, అన్వర్, గంజిపేట్ రాము, కరాటే సత్యం, దినేష్, గోపాల్, కొత్త గణేష్, జమ్మిచేడు ఆనంద్, మధిన్, మోహన్ యాదవ్, జమల్, కౌసర్ బేగ్, మనోజ్, గంజి రాము, ఈశ్వర్, ఇలియాస్, కిఫాయిత్, మోహిన్, షమీ, షాష, మంత్రాలయం నరిసింహులు, మహేష్, ఆంజనేయులు, నరిసింహులు, జయప్ప, సుల్తాన్ పురం సర్పంచ్ రాజు, నందిన్నె ఆంజనేయులు, మిల్లు ఈరన్న, శేషాద్రి, చింతలకుంట జనార్దన్, యర్సన్‌దొడ్డి గోవింద్, నరిసింహులు, వెంకటేశ్వర రెడ్డి, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ చిట్టీల పంపిణీ

ధన్వాడ : మండలంలోని పాత పల్లి గ్రామంలో ఇంటింటి తిరుగుతూ పోలింగ్ చిట్టీలను పంపిణీ చేశారు. ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో అర్హులందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని బీఎల్ఓ రాజేష్, అందరి ఎల్లప్ప సూచించారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో ..

బాసు హనుమంతు నాయుడు



గట్టు : కర్ణాటక రాష్టంలోని రాయచూరు జిల్లా సర్జపురం గ్రామంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల బీఆర్ఎస్ నాయకులు ఎస్ రాము నాయుడు, రాజు నాయుడు, ఇర్కిచెడు కృష్ణ, బసప్ప,సామెలు తదితరులు పాల్గొన్నారు.

సహస్రార్జున మహారాజ్ జయంతి

గట్టు ప్రతి సంవత్సరం కార్తీకమాసం శుద్ధ సప్తమీలు ఆదివారం సహస్రార్జున మహారాజ్ జయంతి ని అంబాభవానీ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సహస్రార్జున మహారాజ్ చిత్రపటాలనికి పూజ, మహా మంగళ హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమం ఎస్ఎస్కే సమాజ్, కేపీ అంబుస అధ్యక్షులు ఎస్ పీ ఈరన్న , లక్ష్మణ్ , చంద్రమోహన్ , లక్ష్మీనారాయణ , తిమ్మప్ప , సురేష్ ,ఎస్ ఎస్ కే యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

గిరిజన హాస్టల్‌లో ఆకలి కేకలు.?

- కోట్లలో పేరుకుపోయిన డైట్ బిల్లులు...?
- గిరిజన విద్య పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు.
- గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్.

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన వసతి గృహాలు గిరిజన ఆశ్రమ పాఠశాలలు గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. డైట్ బిల్లులు గత 8 నెలలుగా మంజూరు కాకపోవడంతో విద్యార్థులకు మెనూ పాటించడం లేదు. నిర్వహణ భారంగా మారిందని గిరిజన ఆశ్రమ పాఠశాలల హెడ్మాస్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిరాణం సామాన్లు వ్యాపారులు ఇవ్వడం లేదని గిరిజన హాస్టల్లో వార్డెన్లు మెనూ పాటించడం లేదు. పెట్టే ఆహారంలో పోత పెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నెలల తరబడి డైట్ బిల్లులు మంజూరు కాకపోవడంతో కిరాణా సామాను, గుడ్లు వ్యాపారులు ఇవ్వడం లేదని తెలుస్తుంది. ప్రభుత్వం మంజూరు చేసే డబ్బులు కదా ఈ రోజైనా వస్తాయని అధికారులు నచ్చ చెప్పడంతో వ్యాపారులు కష్టంగానే కోత పెడుతూ సరుకులు పంపిణీ చేస్తున్నారు.



నవతెలంగాణ-అచ్చంపేట

అచ్చంపేటలో గిరిజన ఆశ్రమ పాఠశాలకు వసతి గృహాలకు గిరిజన కార్పొరేషన్ సంస్థ నిత్యావసర సరుకులు బియ్యం ,నూనె ,పప్పులు, చింతపండు, కారం, పసుపు, కాస్మోటిక్ సరుకులు టెండర్ దార్ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుంది. సంస్థకు కోట్ల రూపాయలు బకాయిలు ఉండడంతో జీసిసి సరుకులు సరఫరా లో ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. గిరిజన కార్పొరేషన్ సంస్థ పరిధిలో మహబూబ్‌నగర్, నారాయణ పేట, గద్వాల ,నాగర్ కర్నూల్ ,వికారాబాద్, నల్గొండ జిల్లాల పరిధిలోని గిరిజన హాస్టల్ ల ఆశ్రమ పాఠశాలలున్నాయి . అదేవిధంగా గుడ్లు, కూరగాయలు, ఆకు కూరలు, పాలు, పెరుగు, చికెను, వంటగ్యాస్, ఇతర సామాన్యులు స్థానిక ప్రైవేట్ వ్యక్తుల ద్వారా సరఫరా చేయవలసి ఉంటుంది. ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయడం లేదు. నాగర్ కర్నూల్ జిల్లాలో 9 గిరిజన వసతి గృహాలు, 15 గిరిజన ఆశ్రమ పాఠశాలలు, 5 గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ ఉన్నాయి వీటి పరిధిలో 5200 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఏప్రిల్ 2023 నుంచి అక్టోబర్ 2023 వరకు జిల్లాకు 2. కోట్ల 37 లక్షలు డైట్ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. గిరిజన ఆశ్రమం పాఠశాలల వారియ బిల్లులు చేసి ప్రతి నెల ట్రెజరీకి పంపిస్తున్నప్పటికీ బిల్లు పాస్ కావడం లేదని గిరిజన క్షేమ శాఖ అధికారులు, వార్డెన్లు తెలుపుతున్నారు. దీంతో గిరిజన వసతి గృహాల్లో విద్యార్థులకు ఆకలి బాధలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రభుత్వము స్పందించి వెంటనే గిరిజన వసతి గృహాలకు పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేయాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

గిరిజన విద్య పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు



గిరిజన విద్య విద్యార్థుల పైన ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు. ప్రచారప్తంగా గిరిజన సంక్షేమ ఆస్తులకు పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. గిరిజన వసతి గృహాల్లో విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించే బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. కోట్ల రూపాయలు బకాయిలు ఉండడంతో టెండర్ దారులు నాసిరికమైన సరుకులు సరఫరా చేసే అవకాశం ఉంది దీంతో గిరిజన విద్యార్థులు కలుషితమైన ఆహారం తిని ప్రమాదంలో పడే అవకాశం ఉంది. బకాయిలను చెల్లించకపోతే గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.

గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్.



అన్ని హాస్టల్లో కు సంబంధించిన బిల్లులను పంపించాం

జిల్లాకు సంబంధించిన అన్ని వసతి గృహాలు రావలసిన బిల్లులను ట్రెజరీ శాఖకు సమర్పించాం ప్రభుత్వము నిధులు మంజూరు చేయవలసి ఉంటుంది. ఈ సమస్య ఈ జిల్లాలోనే లేదు రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. నిధులు మంజూరు కాగానే బకాయిలు ఉన్నవారికి చెల్లింపులు అవుతాయి.

సంక్షేమ శాఖ జిల్లా అధికారి కమలాకర్ రెడ్డి.

కాంగ్రెస్‌కి ఓటేస్తే చీకటిరాజ్యం

- ఇది తెలంగాణ బతుకుదెరువును నిర్ణయించే ఎన్నికలు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంట్ కోతలతో మళ్లీ చీకటిరాజ్యం మొదలవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మండలం వెంకటాపూర్, అంకూర్, చిమనగుంట పల్లి, చిట్యాల తూర్పు తండా, చిట్యాల గ్రామంలో మంత్రి ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతో కష్టపడి నీళు తీసుకుని రావడం వల్ల పంటలు పుష్కలంగా పండుతున్నాయన్నారు. రూ.2016 వేల ఫించన్ రూ.5 వేలకు పెంచుకోబోతున్నా మన్నారు. రైతులకు పెట్టుబడుల ఖర్చు పెరుగుతున్న నేపథ్యంలో రైతు బంధును కూడా రూ.16 వేలు చేయాలనీ నిర్ణయం తీసుకున్నామన్నారు. గ్యాస్ సిలిండర్ ధర పెంచేది, తగ్గించేది కేంద్రం పరిధి



లో ఉంటుందన్నారు. కానీ ఎంత పెరిగిన ప్రజల మీద భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ భరించి రూ.400 లకే సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఇప్పటి వరకు భూమి ఉన్న వాళ్లకు రైతు బంధు ఇస్తున్నారని, కానీ భూమి లేని వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన వారికి కెసిఆర్ భీమాను అమలు చేయబోతున్నామన్నారు. తెలంగాణ రాకముందు సాగు నీళ్ల లేకముందు వ్యవసాయం, గ్రామాలు ఎలా ఉండేవో అందరికీ తెలుసన్నారు. నేడు తెలంగాణ వచ్చిన తరువాత, సాగునీళ్ల వచ్చిన తరువాత పంట పండని భూమి లేదని మంత్రి చెప్పారు. కరెంట్ లేక పంటల దగ్గర కావలి ఉండి పంటలకు నీళ్ల పెట్టుకున్న సందర్భాలు చీకటికాలం ను కాంగ్రెస్ హయాంలో రైతులు అనుభవించారన్నారు. ఈ నెల 30వ తేదీన 2వ నంబరులో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో ఆశీర్వదించాలన్నారు. ఎమ్మెల్యే గా ఒకటే పర్యాయం గెలిచినా శక్తికి మించి పనులు చేయడం జరిగిందన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి పనిని చేసుకుంటూ వచ్చానన్నారు.





నిరంజన్ రెడ్డి సమక్షంలో యువకుల చేరిక

బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం జిల్లా కో ఆర్డినేటర్ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో 30 మంది చీమనగుంట పల్లి గ్రామానికి చెందిన యువకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపిటిసి తిరుపతయ్య చేరికజిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో ఆదివారం కడుకుంట్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి తిరుపతయ్య రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, భూపేష్ కుమార్, జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు జాత్రు నాయక్, మండల అధ్యక్షులు మాణిక్యం, యువజన సంఘం అధ్యక్షులు చిట్యాల రాము, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, వెంకట్రావు, సుదర్శన్ రెడ్డి, ఎంపిటిసి ధర్మ శాస్త్రి, రాజేశ్వరమ్మ సుధాకర్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

చెంచుపెంటలో 9 పోలింగ్ కేంద్రాలలు ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం లోని చెంచుపెంటల్లోని చెంచుల ఓటర్ల సౌలభ్యం కోసం 9 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి పౌరుడు ఓటు హక్కును సౌలభ్యంగా సులభంగా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలనే నిబంధన మేరకు అమ్రాబాద్, లింగాల మండలాల పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో చెంచుపెంటల్లోని ఓటర్ల రవాణా దూరం తగ్గించాలని ఉద్దేశంతో చెంచుపెంటలో అనువైన మౌలిక వసతులు కల్పించి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన 9 పోలింగ్ కేంద్రాలకు 11 బ్యాలెట్ యూనిట్లు 11 కంట్రోల్ యూనిట్లు 13 వివి ప్యాట్లను రాజకీయ పార్టీల సమక్షంలో



శనివారం జిల్లా ఈవీఎం గోదాం నుండి ర్యాండామైజేషన్ నిర్వహించి అచ్చంపేట రిటర్నింగ్ అధికారి ఆధీనంలోని స్ట్రాంగ్ రూముకు తరలించామని కలెక్టర్ తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో సీసీ కెమెరాలను బిగించడం జరిగిందని, పోలింగ్ ప్రక్రియను గుర్తిస్తాయిలో రికార్డ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

మద్యం విక్రయాలపై నిఘా ఉంచాలి

నవతెలంగాణ- కందనూలు

ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం పంపిణీచేసే అవకాశాలు ఉండడంతో ఎక్సైజ్ శాఖ తనిఖీ బృందాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ చౌదరి అధికారులకు సూచించారు. జిల్లాలోని 67 మద్యం దుకాణాలపై పటిష్టంగా పెట్టాలని ఆదేశించారు. ఎన్నికల్లో మద్యం పంచి ఓటర్లను ప్రభా వితం చేయకుండా ఎక్సైజ్ శాఖతోపాటు ఎన్నికల ను సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పడిన సర్వైవల్, టాస్క్‌ఫోర్స్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు పకడ్బందీగా తనిఖీ చేయాలని సూచించారు.ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ ఉండే అభ్యర్థుల ద్వారా మద్యం దుకాణాలకు వచ్చే కూపన్లు లేదా క్రెడిట్ సందేశాల ద్వారా మద్యం విక్రయాలు ఏవైనా జరుగుతున్నాయా అని గుర్తించాలన్నారు. .అదేవిధంగా జిల్లా లోని మద్యం దుకాణాలకు సరఫరా అయ్యే తిమ్మాజిపేట తెలంగాణ బేవరిస్ కార్పొరేషన్ లిమిటెడ్ డిపో కొల్లాపూర్ నియోజక వర్గానికి వనపర్తి జిల్లా నుండి సరఫరా అయ్యే డిపోలపై నిగా ఉంచినట్లు ఆయన తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి సావులే

- కాంగ్రెస్ 1969 లో 400 మందిని కాల్చింద్రు చరిత్ర మరవద్దు
- మోదీ 25 వేల కోట్లు కోత పెట్టిన మోటార్లకు మీటర్లు పెట్టలేదు
- ముఖ్యమంత్రి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు




నవతెలంగాణ- కొల్లాపూర్

కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల చరిత్రను చూసుకుంటే ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి చావులేనని ముఖ్యమంత్రి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు ఆదివారం సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన కొనసాగింది. ఈ సమావేశంలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఎలక్షన్లు వస్తే మంచి ఆలోచన చేసి సక్రమంగా వినియోగిస్తే ఐదు సంవత్సరాలు మంచి జరుగుతుందని వక్రమంగా వినియోగిస్తే గోసపడతామన్నారు. పార్టీల చరిత్ర నడవడిక చూసి ఓట్లు వేయాలని బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం పుట్టిన పార్టీ అన్నారు. 50 ఏండ్ల పరిపాలనలో చేసింది 9 ఏండ్లలో ఏం జరిగింది. చూసి ఓట్లు వేయాలన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ రాజ్యంలో ఉన్న తెలంగాణను కూడా కొట్టిందే కాంగ్రెస్ అన్నారు. బలవంతంగా ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్ అని అన్నారు. ఆంధ్రాలో కలపొద్దని హైదరాబాదులోని యూనివర్సిటీలో నినాదాలు చేస్తే ఏడుగురు పిల్లలను చంపారన్నారు. 1969లో ఉద్యమిస్తే పిట్టలను కాల్చినట్టు 400 మందిని కాల్చి చంపింద్రు చరిత్ర ఉందన్నారు.2004 నుండి 2014 వరకు తెలంగాణ కోసం ఇవ్వడానికి ముందుకు రాలేదన్నారు. తెలంగాణ వచ్చుడు కెసిఆర్ సచ్చుడో అని ఆమరణ దీక్షకు కూర్చుంటే



33 పార్టీలు మద్దతు వచ్చాయని అప్పుడు కాంగ్రెస్ పార్టీ దిగి వచ్చిందన్నారు. 50 ఏళ్ల ఇందిరమ్మ రాజ్యాన్ని తెస్తామని ఇందిరమ్మ రాజ్యమా తోకమాత్రమా అని ఎద్దేవ చేశారు. ఎన్టీ రామారావు పార్టీ పెట్టి రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చేదాకా చాలామంది సగం కడుపుకే తినేటోళ్లు ఇందిరమ్మ రాజ్యం బాగుంటే ఎన్టీఆర్ రామారావు పార్టీ ఎందుకు పెడతారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంతా దరిద్ర రాజ్యం ఇంకోటి లేదని అర్థమవుతుందన్నారు. కొల్లాపూర్ ప్రాంతంలో గతంలో పెద్దకొత్తపల్లి చిన్నంబావి విభనగండ్ల నుండి ముంబై వలస పోయేందుకు బస్సులో ఉండేవని ఎవరో వచ్చి ఏదో చెప్పింద్రని ఆగం కావొద్దు అన్నరు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కరువు ఉందని చెప్పి అంబలి కేంద్రాలు పెట్టే వారన్నారు ఇందిరమ్మ రాజ్యం పొడుగుతా వారి పెట్టిన పేరు వెనుకబడ్డ ప్రాంతం గరీబ్ ప్రాంతం ఈ ప్రాంతంలో జొన్నలే పండించాలి వడ్లుకొండమని మాట్లాడారని ఇవ్వాల తెలంగాణలో మూడు కోట్ల టన్నుల వడ్లు పండుతున్నాయని కొల్లాపూర్ లోని ఒక లక్ష 25 వేల ఓట్లు పండుతున్నావని ఎక్కడ రోడ్ల పైన చూసిన వడ్లతోనే ఉన్నాయన్నారు ఓట్లు కాదు తెలంగాణ బ్రతుకుతెరువు పోరాటం అన్నారు. ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి ఏం పని చేసింద్రు ఇంతకు ముందు ఉన్న ఏం పని చేసిండు రాజకీయాలు ఐదేళ్ల మంత్రిగా ఉండి ప్రజలకు కోపం వచ్చి అతని ఓడ కొట్టారన్నారు. 9 ఏళ్లలో కష్టాలు పడి నీలోను తెచ్చామన్నారు కల్వకుర్తి బీమా నెట్టెంపాడు కాంగ్రెస్ రాజ్యం లో వారు పెట్టిన పేరు పెండింగ్ ప్రాజెక్టులు 30 దశాబ్దాలుగా పెండింగ్ ప్రాజెక్టులు పేరు పెడితే తెలంగాణ వచ్చాగా మూడు సంవత్సరాల్లో నీళ్ల పిచ్చామన్నారు. ఇప్పుడు ఎలా మారిందన్నారు కొల్లాపూర్ లోని ఒక లక్ష ఇరవై వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హై లెవెల్ కెనాల్ కోరుతున్నారన్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యావత్ తెలంగాణ రాష్ట్రం రాకముందు ఏ విధంగా ఉండేది వచ్చినాక ఏ విధంగా ఉన్నది ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. శాసనసభ్యుడిగా ఎన్నికైన రెండు సంవత్సరాలు కరోనా వచ్చిందని కరోనా తర్వాత రెండున్నర సంవత్సరాలలో కెసిఆర్ ఆశీర్వాదంతో కొల్లాపూర్‌లోని దీర్ఘకాలిక సమస్యలు అన్నింటిని పరిష్కరిష్కారం చేశామన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన మన వెంటే ప్రజలు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.శ్రీశైలం నిర్వాసితులకు 300 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ గారిది అన్నారు. కార్యక్రమంలో మంత్రి నిరంజన్ రెడ్డి, ఎంపీ రాములు, విష్ణువర్ధన్ రెడ్డి, కిషన్ నాయక్ ,గౌరారం వెంకటరెడ్డి ,రంగినేని అభిలాష్ రావు ,రఘువర్ధన్ రెడ్డి, గాలి యాదవ్ ,మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి, గాలి యాదవ్ ,వాకిటి ఆంజనేయులు ,సర్పంచులు, ఎంపీటీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి : కేసీఆర్

నవతెలంగాణ - అయిజ

అలంపూర్ నియోజకవర్గం పంజా ఆశీర్వాద సభ శాంతినగర్‌లో నిర్వహించారు... ప్రజాస్వామ్యంలో కావాల్సింది ఫ్యాక్షనిస్టులు, దాదాగిరి, గుండాగిరి కాదని, ఒకరినొకరు చంపుకునే సంస్కృతి కాదని సీఎం కేసీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అలంపూర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. జోగుళాంబ అమ్మవారి దేవస్థానం అద్భుతమైన శక్తి పీఠాలలో ఐదో స్థానంలో ఉన్నదని, అక్కడి నుంచే అమ్మవారికి దండం పెట్టి..అలంపూర్ ప్రజలకు జరుగుతున్న అన్యాయం మీద 2002లో అలంపూర్ నుంచి గద్వాల దాకా పాదయాత్ర చేశానని చెప్పారు. ప్రజలకున్న ఆయుధం ఓటు కాబట్టి దాన్ని జాగ్రత్తగా వాడుకుంటే మంచి జరిగే అవకాశం ఉంటదని సూచించారు.'సమైక్య రాష్ట్రంలో తెలంగాణలో జరిగిన దోపిడీ మీకు తెలుసు. రైతాంగం ఏవిధంగా నష్టపోయిందో, పాత మహబూబ్‌నగర్ జిల్లా ఎటువంటి దురవస్థలకు గురైందో మీరందరూ చూశారు. ఇక్కడి బాధలు చాలా భయంకరం. ముంబైకి వలసలు. యావత్ భారతదేశం ఎక్కడ చూసినా వలసొచ్చిన పాలమూరు బిడ్డలే. చాలా ఘోరమైన పరిస్థితులు మనం చూసినం' అని సీఎం గుర్తుచేశారు. 'మీ అందరినీ నేను కోరేది ఏందంటే.. తొమ్మిదేండ్ల కింద తెలంగాణ ఎట్లుండే



ఇప్పుడెట్లుందో గమనించాలె. పరిస్థితులల్ల ఎంత మార్పు వచ్చిందో చూడాలె. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఈ ప్రాంతాన్ని ఆంధ్రాలో కలుపడంవల్ల 58 ఏళ్లు మనం గోసపడ్డం. ఎవ్వరూ మన బాధను తీర్చలే. ఇక్కడున్న కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా ప్రాజెక్టులకు పట్టించుకోకుండా పెండింగ్ ప్రాజెక్టులు అని పేరు పెట్టింద్రు. చేతులు ముడుచుకున్నరు గానీ ఎవ్వడేం చేయలే' అని సీఎం విమర్శించారు

తుంగభద్ర, కృష్ణ నది పక్కనే ఉన్నా 50 ఏళ్లలో కాంగ్రెస్ నీళ్లెందుకివ్వలే..? : సీఎం కేసీఆర్



తుంగభద్ర, కృష్ణా నదులు పక్కనే ఉన్నా 50 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ నీళ్లు ఎందుకివ్వలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే మళ్లీ గోల్‌మాల్

'ధరణిని తీసివేస్తే రైతుబంధు డబ్బులు ఎలా వస్తయ్? ఏ పద్ధతిలో వస్తయ్ ? మళ్లీ పట్వారీలు, వీఆర్వోలు, పహానీ నకలు.. మళ్లీ ఇదే కార్యక్రమం. ఇంకో పని లేదు. కాంగ్రెస్ వస్తే దళారీ రాజ్యం. పైరవీకారుల రాజ్యం. నీ భూమి ఇంకొకరికి రాస్తరు. వేల రూపాలు లంచాలు అడుగతరు. మళ్లీ గోల్‌మాల్ అవుతుందన్నారు.

ఒకే రోజు రెండు కండువాలు






నవతెలంగాణ -బల్మూరు

మండల కేంద్రం బల్మూరులో ఒకే వ్యక్తిని మా పార్టీలో చేరారు అని .. కాదు మా పార్టీలో చేరారు అని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు పోటీపడి చెప్పుకుంటున్నాయి. మండల కేంద్రానికి చెందిన వెంకట్రావు అనే వ్యక్తి ఆదివారం ఉదయం పది గంటల సమయంలో మా పార్టీలో చేరారు అంటూ బి ఆర్ ఎస్ నాయకులు కండువాలు కప్పి వాట్సప్ గ్రూప్లో పెట్టారు. ఇది గమనించిన కాంగ్రెస్ వారు వెంటనే వెంకట్రావును మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు పిలిపించుకొని మా కార్యకర్తవు నీవు అంటూ కాంగ్రెస్ వారు మరోసారి కండువా కప్పడం జరిగింది. వెంకట్రావు కాంగ్రెస్ కార్యకర్త అని, ఇంటింటి ప్రచార సమయంలో బి.ఆర్.ఎస్ నాయకులు ఇంటికి వెళ్లి బలవంతంగా కండువా కప్పారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. లేదు తన ఇష్టానుసారమే బి ఆర్ ఎస్ కండువా కప్పడం జరిగిందని పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని బి.ఆర్.ఎస్ నాయకులు వాట్సాప్ గ్రూప్లో ప్రకటించుకుంటున్నారు. ఒకే రోజు రెండు పార్టీలలో చేరడం ఏమిటని చేరిన వ్యక్తి అయినా కచ్చితంగా ఎవరో ఒకరికి చెప్పవచ్చు కదా అని పలువురు చర్చించుకోవడం వినిపిస్తుంది. ఒకేరోజు రెండు పార్టీల కండువాలు కప్పుకోవడం విచిత్రమే అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

ఎన్నికల వేళా..

- పలకరింపులు..కుశల ప్రశ్నలు
- నెరవేర్చలేని హామీలు ..



అందరినీ పలకరించాలని అనిపించినా.. ఎదురు పడిన వ్యక్తితో మాటలు కలుపుకోవాలి అంటే అహం అడ్డుపడొచ్చు. కానీ సమూహంలో తాను కూడా నేనున్నాను.. అనిపించుకునేందుకు అందరిలో ఒకడిగా ముందుకెళ్లి పలకరించేవారు ఉండొచ్చు. ఎదుటి వ్యక్తి తనకు అవసర పడతాడు అనుకుంటే ఎట్టి పరిస్థితుల్లోనూ తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ఎంతకైనా దిగొచ్చి పలకరించే వారే..! రాజకీయ నాయకులు అని చెప్పవచ్చు అంటున్నారు. ఓటరు అని గమనిస్తే చాలు నాయకులు పడని పాట్లు ఉంటాయా? గెలుపు కోసం .. ఓటరు మెప్పు కోసం ఎంతటి ఖర్చునైనా భరిస్తాడు. నెరవేర్చలేని హామీలు ఎన్నైనా ఇస్తారు అనడానికి నేటి రాజకీయాల తీరు అంటూ వాపోతున్న ప్రజల మనోగతం.' నవతెలంగాణలో..

నవతెలంగాణ -బల్మూరు

అక్క బాగున్నావా, అమ్మ బాగున్నావా, పిల్లలు ఏం చదువుతున్నారు. తాత బాగున్నావా, అవ్వ ఎట్లున్నావు ,పించన్ వస్తుందా. అన్న ఏం చేస్తున్నావు పంటలు ఎట్లున్నాయి, తమ్ముడు ఓటు హక్కు వచ్చిందా, చెల్లె ఓటర్ కార్డు వచ్చిందా,అంటూ ఎన్నడూ లేని విధంగా ఎన్నికల సమయంలో పలకరిస్తున్నారని, ఆప్యాయత పలకరింపులు ఇప్పుడు వచ్చాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇది ఓట్ల కాలం కదా అందుకే అంటూ ఆయా గ్రామాలలో నాయకులు కార్యకర్తల ఎన్నికల ప్రచారానికి వచ్చే తీరు పట్ల మండల ప్రజలు చర్చించుకుం టున్నారు. ప్రస్తుతం ఎన్నికల సీజన్ సందర్భంగా గ్రామాలలో బహిరంగ సభలు ప్రతిరోజు ఇటింటి ప్రచార కార్యక్రమాలు చేపడుతున్న ఆయా రాజకీయ పార్టీల వారు చేస్తున్న సందడి పట్ల పలువురు వాపోతున్నారు. ప్రచార సమయంలో అందరిని పలకరిస్తూ తమ తమ ఎన్నికల మేనిఫెస్టోను తెలుపుతూ పోస్టర్లను అతికిస్తూ మరోసారి మాకే ఓటు వేయాలంటూ ఒక వర్గం.. ఈసారి కచ్చితంగా ఓటును మాకే వేయాలంటూ మరో వర్గం ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పెళ్లిళ్ల, శుభకార్యాలు, చావులు ,పరామర్శలు అంటూ ఇక్కడ ఏ సందడి ఈ కార్యం జరిగిన అక్కడికి హడావుడిగా సందడి చేస్తూ పలకరింపులకు వెళుతూ.. తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని కూడా చేస్తూ మెప్పు పొందుతున్నారు. గతంలో ఎన్నడూ పలకరించని వారు ఏ శుభకార్యానికి లేదా మరణానికి రాని నాయ కులు కూడా ప్రస్తుతం విషయం తెలిసిందే ఆలస్యంగా వెంటనే అక్కడికి వెళ్లి వాలిపో తున్నారు. అధికారంలో ఉన్న సమయంలో మాకు రేషన్ కార్డు రాలేదని, పెన్షన్ ఇప్పిం చాలని ,సంక్షేమ పథకాలు అందడం లేదని, ఆఫీసు పనులు జరగడంలేదని, రైతుబంధు, బీమా ,వంటి పనులు ఆలస్యం అవుతున్నాయని చెప్పుకున్నప్పటికీ చూద్దాంలే చేద్దాంలే..అని అప్పట్లో దాటవేసేవారని, ఇప్పుడు వచ్చి పలక రిస్తున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు.పనులు చేసే సమయంలో మొఖాలు చాటేసుకు తిరిగిన వారు. నేడు పలకరించకున్నా ఇంటి ముందుకు వచ్చి ఆప్యాయంగా పలకర్నిన్నారని ..నిలదీసిన అడిగిన వారికి ఈసారి అధికారంలోకి వస్తే చూస్తాం ..ఖచ్చితంగా పనులు చేస్తామంటూ హామీలు ఇస్తున్నారని తెలిపారు. ఎన్నిక లప్పుడే ఈ మాటలు ఉంటాయని ఎన్నికలు అయి పోయాక ఎవరు పలకరించారని తెలిపారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఇలాగే జరుగుతుంది అని ఎవరిని నమ్మలేమని మండల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
నాగర్ కర్నూల్
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పని చేస్తా

నవతెలంగాణ- వంగూరు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి అని కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ముత్యాల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యవహార శైలి నచ్చక ముత్యాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 20 మంది వరకు కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఆరు గ్యారంటీలను ప్రజల ముందుకు



తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో బొజ్జ కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు

ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను అభ్యర్థులను సమస్యలపై నిలదీయండి.



నవ తెలంగాణ అచ్చంపేట

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం మన ఇంటికి వస్తున్న రాజకీయ పార్టీల నాయ కులను ఎమ్మెల్యే అభ్య ర్థులను సమస్యల పైన నిలదీ యాలని పౌర హక్కుల సంఘం నాయ కులు పిలుపునిచ్చారు ఆదివారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి జక్కా బాలయ్య , సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, పౌర హక్కుల సంఘం నాయకులు సత్యం, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

యువత స్వయం శక్తిని నమ్ముకొని ముందుకు సాగాలి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

నేటి నాగరిక యుగంలో యువకులు స్వయం శక్తితో బతికే కోర్సులపై ఆసక్తిని చూపి వాటిని నేర్చుకొని బ్రతకడానికి నేర్చుకోవాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోను, కొల్లాపూర్ క్రాస్ రోడ్డు లో ఫ్రెండ్స్ టీ క్లబ్ ను ప్రారంభించిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రారంభించారు. పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన యువకులు కురుమయ్య ,మహేష్, చంటి అనే యువకులు తమ బ్రతుకుతెరువు కోసం టీ, కాఫీ సెంటర్ ను ఏర్పాటు చేసుకోగా వాటిని పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రారంభించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివ రాజేశ్వర్ రావు, ముష్టిపల్లి బిరం శ్రీను వాస్ రెడ్డి, ప్రముఖ గాయకుడు, గదారి చంద్ర శేఖర్ ,మాజీ సర్ప ంచ్ కోళ్లసత్యనారాయణ,బాలింగ చారి ,నాగేంద్రం,సుదర్శన్, సాతపూర్ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

సంత బజార్లో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఆదివారం సంత బజారులో కాంగ్రెస్ పార్టీ నాయకులు దానం బాలరాజ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేశ్వర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ స్కీం లను అమలు చేస్తుందని వివరించారు.తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రావూఫ్ మాధవులు జంగుడు నరసింహ బాలు నాయక్ రమేష్ రోషిత్ సాయి లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథ కాలకు, అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ చేరారు. వారిని బిరం హర్షవర్ధన్ రెడ్డి గులాబీ కండువా కప్పి టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వాని ంచారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ మైనారిటీ సెల్ తాలూకా అధ్యక్షులు బాలపీరు, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు .సయ్యద్ , అలాగే పాన్ గల్ మండల అధ్యక్షులునిరంజన్,వీపనగండ్ల మండలం అధ్యక్షులు .నజీర్,చిన్నంబావి మండల అధ్యక్షులు సయ్యద్ జాఫర్ , కొల్లాపూర్ టౌన్ అధ్యక్షులు జాంగిర్ , తాలూకా జనరల్ సెక్రెటరీ సయ్యద్, తాలూకా జనరల్ సెక్రెటరీ మహమ్మద్ , పెంట్లవెల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పసుపుల కుర్మయ్య, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చింతకుంట మధు , సీనియర్ నాయకులు పుట్టపాగ చిన్న రాముడు , నాగరాజు, లక్ష్మీగౌడ్ , నాగేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని కాంగ్రెస్ మండల యువ నాయకులు గడప గడపకు తీసుకువెళ్లారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని వారు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఊరుకొండ మండల కేంద్రంలో జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జానంపల్లి అనిరుద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, మండల సేవాదళ్ అధ్యక్షులు పోలే గణేష్, పోలే భాస్కర్, టీజేఏసీ జడ్చర్ల అసెంబ్లీ ఇన్చార్జి ఆలకుంట వెంకటేష్, మేకల యాదయ్య,. శివకుమార్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ రఫిక్, సంగప్ప గౌడు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, వాల్మీకి బాలస్వామి, ఆంజనేయులు, ఆకుల పరశురాములు, గోవిందు నరేష్, భగవంతు, నరేష్, మహేష్, అజీమ్, కాజా, కృష్ణయ్య, గుమ్మకొండ రామస్వామి, బాలయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని గుడ్ల నర్వ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కూచుకుల్ల డాక్టర్ రాజేష్ రెడ్డి ఆదేశానుసారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీములను ప్రచారం చేశామని గ్రామ అధ్యక్షులు లేట్ల బాలస్వామి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లేట్ల రాములు కిసాన్ మేళా మండల అధ్యక్షులు రామగుల్ల మన్యం మాజీ ఎంపీటీసీ గూడకాశన్న మేస్త్రి సంఘం అధ్యక్షులు రెడ్డపాకుల అభిరామ్ శ్యామ్ భీమయ్య బాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

21న కాంగ్రెస్ విజయ భేరీ

నవతెలంగాణ- అచ్చంపేట

అచ్చంపేటలో కాంగ్రెస్ విజయ భేరీ బహిరంగ సభ ను రేపు 21-11-2023న పట్టణంలోని శ్యామ్స్ ఫంక్షన్ హాల్ వెనుక మధ్యాహ్నం 1:00 లకు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు , అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ముఖ్య అతిథులుగా టీపీ సీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర రాష్ట్ర సీనియర్ నాయకులు వస్తు న్నారు. కావున అచ్చంపేట నియోజకవర్గం లోని నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు ,నియోజక ‍వర్గ ప్రజలు, పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సగర సంఘం ఎన్నిక

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని గుడ్ల నర్వ గ్రామంలో సగర సంగం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో గ్రామ అధ్యక్షునిగా అతినారపు భీమయ్య సాగర్ ఉపాధ్యక్షులుగా లోకేష్ మన్నెంకొండ సురేందర్ సాగర్ ప్రధాన కార్యదర్శిగా అతినారపు చెన్నయ్య కోశాధికారిగా అత్తినారపు నవీన్ , గౌరవ సలహాదారులుగా అతినారపు రాజులు చిన్న ఆంజనేయులు తిరుప తయ్య కాశీం ఎన్నుకున్నారు. కార్యక్ర మంలో (సగర ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ జయంతి

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని పాలెం గ్రామంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరకొండ రామచందర్ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ బ్యాంకులను జాతీయ చేయడం పేదలకు భూ పంపిణీ నిరుపేదలకు ఇండ్లను అదేవిధంగా ఉచిత కరెంటును ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మాతృమూర్తి కొనియాడారు. కార్యక్రమంలో జయకృష్ణ డిప్యూటీ సర్పంచి రాములు పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఎస్పీ

నవతెలంగాణ- బిజినేపల్లి.

మండలంలోని వసంతాపూర్ గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేస్తూ నూటికి 90శాతం ఉన్న బహుజనులు ఆధిపత్య కులాలకు మాత్రమే ఓటు వేస్తూ వారిని గెలిపించాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు పానుగంటి రామచందర్ తెలిపారు. ఇంటింటికీ బీఎస్పీ ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇన్చార్జి అంతటి నాగన్న ప్రధాన కార్యదర్శి బోనాసి రామచందర్, గ్రామ అధ్యక్షులు స్వామి, సుధాకర్, మండల కార్యదర్శి వట్టెం శివకృష్ణ ,కార్యకర్తలు వట్టెం హరిహరన్ లేట్ల శ్రీహరి, అంజి లేట్ల ప్రణయ్, వట్టెం శివ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ -తిమ్మాజీపేట

మండల కేంద్రం తిమ్మాజిపేట తో పాటు మండల పరిధిలోని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి జెడ్పిటిసి దయాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ రైతుబంధు అధ్యక్షుడు వెంకట స్వామి విండో వైస్ చైర్మన్ రాందేవ్ రెడ్డి సీనియర్ నాయకులు జెట్టి వెంకటేష్ స్వామి బాలస్వామి అయున్ ఖాన్ మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి :మండల పరిధిలోని అయా గ్రామా ల్లో సీఎం బహిరంగ సభకు తరలిన బీఆర్ఎస్ నాయ కులు తరలి వెళ్లారు. చంద్రకల్ గ్రామం నుంచి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో, వెన్న చర్ల గ్రామం నుంచి మాజీ సర్పంచ్ పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో, సింగిల్ విండో డైరెక్టర్ పిల్లి యాదగిరి ఆధ్వర్యంలో, విధంగా గంట్రావపల్లి గ్రామం నుంచి గ్రామ అధ్యక్షుడు చీరల కృష్ణయ్య,బయలు దేరారు.

కోడేరు : కొల్లాపూర్ నియోజక వర్గంలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.

తాడూర్ : సీఎం ఆశీర్వాద మహాసభకు బయలుదేరిన టిఆర్ఎస్ నాయకులు తాడూరు మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన టిఆర్ఎస్ శ్రేణులు సీఎం సభకు నాగర్‌కర్నూల్ కు బయలుదేరారు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం మషన్న నాయకులు దేవయ్య వీరయ్య ఫకీరయ్య నిరంజన్ రాజు పరశు రాములు మహేందర్ కురుమయ్య ఉన్నారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ కార్యకర్తలు



వీపనగండ్ల : కొల్లాపూర్ పట్టణంలో ఆదివారం బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభ కు మండల కేంద్రంతో పాటు గోపాల్దిన్నె , రంగవరం గంగవరం పుల్గర్చర్ల రంగవరం , పుల్గర్ చర్ల, తూముకుంట కల్వరాల్ల ఆ గ్రామాల నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు ప్రజాప్రతినిధులు వాహనాలలో వందలాదిమంది తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు, తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, జెడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి సర్పంచులు రఘునాథ్ రెడ్డి విజయ్ కుమార్ తూముకుంట ఎంపీటీసీ రాము, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా మాజీ తుంకుంట సింగిల్ విండో వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి , మండల సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు వేణు మాధవరెడ్డి, మౌలాలీ, ఎద్దుల సురేందర్ రెడ్డి, వేణుమాధవ్ రెడ్డి, ఎండి సర్దార్, రవీందర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి ఏటూరు కురుమయ్య, నారాయణరెడ్డి శేఖర్ బుచ్చన్న లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం



వీపనగండ్ల : మండలకేంద్రంతో పాటు తూముకుంట, గోవర్ధనగిరి ,గోపాల్దిన్నే ,కల్వరాళ్ల, పుల్గర్ చర్ల, బొల్లారం ,వల్లభ పురం, నాగర్ల బండ తండా పలు గ్రామాలలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని కోరుతూ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఆ గ్రామాల్లో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రైతుబంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్ పానగల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, ఎంపీటీసీల సంఘం ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ మండల సీనియర్ నాయకులు వావిలాల మదన్మోహ న్రావు రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ,కాంగ్రెస్ పార్టీ హయాంలోని గ్రామాల అభివృద్ధి, పేదలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేయి గుర్తుకు ఓట్లు వేసి వేయించే అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెంటయ్య కుమ్మరి వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి, బి, వెంకటస్వామి, చుక్క కరుణాకర్,, కమ్మరి స్వామి ఆకుల సురేష్, అఖిల్ ,వెంకటేష్ ,నరసింహ,, సారంగ జయప్రకాష్, చిన్న పాగ మౌలాలి, రాంబాబు నాయుడు, వైయస్ వెంకటయ్య ఎస్ రవీందర్ రెడ్డి గోపి కావలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం..

ఆత్మకూరు : ఆత్మకూర్, అమరచింత పట్టణ కేంద్రాలలోని వివిధ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇదివరకు ప్రకటించిన ఆరు గ్యారంటీలు అంశాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ జెడ్పీటీసీ బాలకిస్తాన్న, నాయకులు మాజీ అధ్యక్షులు రహమతుల్లా, గాండ్ల రఘు, నర్సింలు ,వడ్డేమాన్యం ,గాలి పంపు శ్రీనివాసులు ,ఈర్లదిన్నె శ్రీనివాసులు ,నరేందర్, శంకర్, ట్యాంక్ ఆంజనేయులు, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అయుబ్ ఖాన్, మండల అధ్యక్షుడు మహేందర్రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ తౌఫిక్, ఎస్సీ ,సెల్, నాయకులు శ్యామ్, బిసి సెల్ నాయకులు విష్ణు ,యువజన సంఘనాయకులు ప్రకాష్, మైనార్టీ సెల్ నాయకులు అయాబ్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధే నిరంజన్ రెడ్డి విజయానికి బాటలు

- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి
- 26 వార్డు నుంచి దాదాపు 300 మంది చేరిక

వనపర్తి : నియోజకవర్గ పరిధిలో, జిల్లా కేంద్రంలో జరిగిన అభివృద్ధే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విజయానికి బాటలు అవుతాయని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని 26 వ వార్డులో మంద రాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది వార్డు ప్రజలు మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి ఆమె పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని .అభివృద్ధి లో అందరు భాగస్వాములు కావాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా రీజనల్ అథారిటి సభ్యులు ఆవుల రమేష్, నాయకులు సురేందర్, బాలస్వామి, శ్రీను, పోతులపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు..

క్రిస్టియన్లందరూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి మద్దతుగా ఉండి, మరోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీని అందించాలని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని కల్వరి టౌన్ చర్చి లో ఆమె ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు పరంజ్యోతి, ఆవుల రమేష్, చర్చి పాస్టర్ స్టీవెన్ ప్రకాష్, చర్చి సంఘం సెక్రెటరీ గంధం ప్రకాష్ పాల్గొన్నారు.





బీఆర్ఎస్లో చేరిన కాంగ్రెస్నాయకులు

మదనాపురం: దేవరకద్ర నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి కాకుంటే ప్రజల అభివృద్ధి జరిగేదే కాదని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి ఆల గెలుపుకోసం ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కలిసి బీఆర్ఎస్ పథకాల అమలు తీరుపై వివరించి ఓటును అభ్యర్థించారు.దేవరకద్ర నియోజకవర్గంలో ఆల అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధిని సాధించారని వెల్లడించారు. గ్రామంలోని కొందరు కాంగ్రెస్నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూపల్లి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు

వీపనగండ్ల : కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు అన్నారు. మండలంలోని తూముకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే చేపట్టే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు కార్యకర్తలు వివరించి ఓట్లు అడగాలన్నారు. ఎన్నికల్లో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావును గెలిపించాలని కోరారు



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వావిలాల మదన్మోహన్రావు, విజయ భాస్కర్ రెడ్డి సారంగ జయప్రకాష్ చిన్నపాగ మౌలాలి భాస్కర్ రెడ్డి, నిరంజన్ గౌడ్, శివకుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

మతోన్మాద,పాసిస్టు బీఆర్ఎస్, ఎంఐఎంలను ఓడించండి



ఆత్మకూరు : ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో నియంతృత్వ, మతోన్మాద పాసిస్టు బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలను ఓడించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గస భ్యులు కె సూర్యం పిలుపునిచ్చారు.ఆదివారం అమర చింత మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికలపై ప్రచారంలో భాగంగా అమరచింత ఎస్సీ కాలనీ లో కరపత్రం, పోస్ట ర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే సూర్యం, జిల్లా కార్యదర్శి నందిమల్ల ఎంపీటీసీ సి హనుమంతు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యా యుల విషయంలో మరింత దారుణంగా వ్యవహరించారన్నారు. ఖాళీలు నింపలేదు నోటిఫికేషన్లు, పరీక్షలు వాటి లీకేజీల అమ్ముకోవడం, పరీక్షల రద్దుతో నిరుద్యోగుల ఆశలపై నిప్పులు పోశారని మండిపడ్డారు. ప్రజాస్వామిక హక్కులకోసం నిలబడే వారికి మద్దతు ఇవ్వాలని కోరారు. కేసీఆర్ రెండు దపాలుగా గెలిచినా ప్రజలకు ఒరిగింది ఏమిలేదన్నారు. ఎన్నికల హామీలను అమలు చెయడంలో కేసీఆర్కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ నాయకులు సీ. రాజు, మండల కార్యదర్శి కే రాజన్న, పట్టణ కార్యదర్శి సామేలు, మండల నాయకులు కురుమన్న భక్తరాజ్ ,పట్టణ నాయకులు జగదీష్, కిరణ్, సత్తన్న, మహిమూద్, కార్మికులు ట్యాంక్ ఆంజనేయులు ,సుమిత్రమ్మ, భాగ్యమ్మ, యశోద ,దుర్గ ,సువార్తమ్మలి, తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ ఎడారి లాంటిది

- జూలకంటి రంగన్నను గెలిపించండి
- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు

మదనాపురం : కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ ఎడారి లాంటిదని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు బొబ్బిలి నిక్సన్, మండల శాఖ కార్యదర్శి వెంకట్రాములు అన్నారు.ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, కార్మికులు,విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసేదే సీపీఐ(ఎం) పార్టీ అని సూచించారు. రానున్న అసెంబ్లీలో ఎర్రజెండా నాయకత్వం ప్రాతినిధ్యం వహించాలని భావించి రాష్ట్ర వ్యాప్తంగా 19 నియోజక వర్గంలో ఒంటరిగా పోటీకి దిగినట్లు వెల్లడించారు. సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని ప్రజల అభివృద్ధికి తోడ్పడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు సాయిలీల, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

• ఎస్ఆర్‌రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలో, నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేసి ఎస్. రాజేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి కోరారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డ్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదని 9 సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు జిల్లా కేంద్రంలో నియోజకవర్గంలో ఎస్. రాజేందర్ రెడ్డి చేశారని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రాజేందర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.గత ప్రభుత్వాలు 50 సంవత్సరాలు నుంచి చేసింది ఏమీ లేదని అతి తక్కువ కాలవ్యవధి 9 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా కేంద్రంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు ఎస్. రాజేందర్ రెడ్డి చేశారని అన్నారు. మూడోసారి రాజేందర్ రెడ్డి నీ గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని స్వాతి రెడ్డి ఎన్నికల ప్రచారంలో ప్రజలను కోరారు. వార్డులో ప్రజలు స్వాతి రెడ్డికి స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వివిధ అభివృద్ధి పనులు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.కేసీఆర్ నేతృత్వంలో ఏ వర్గాన్ని విస్మరించకుండా సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమనిఅన్నారు. పేట మండలంలోని కొల్లంపల్లి గ్రామ శివారులో గల హజ్రత్ సయ్యద్ అహ్మద్ ఖాతాల్ హుస్సేనీ దర్గాలో నిర్వహించిన సర్వధర్మ సమ్మేళనంలో నారాయణపేట ఎమ్మెల్యే నియోజకవర్గం అభ్యర్థి ఎస్. రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటే అని అన్నారు. భగవద్గీత, ఖురాన్, బైబిల్ అన్ని మత గ్రంథాలు ఒకటేనని అందులో ఉన్న సారాంశం అంతా ఒకటేనని మానవులంతా సమానమే అని అన్నారు.

అభివృద్ధిపై మాట్లాడడం సరికాదు

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి



కోస్గి : 9 సంవత్సరాలు కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉండి హైదరాబాదుకే పరిమితమై .. గ్రామాల ముఖాన్ని చూడని నువ్వు అభివృద్ధిపై మాట్లాడడం సరికాదని రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తొత్తుగా ఉండి బ్లాక్ మెయిల్ రాజకీయాలతో డబ్బు సంపాధిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో డబ్బులతో,మద్యంతో గెలవాలని నీచమైన రాజకీయాలకు తెరలేపింది మీరేనని అన్నారు. ప్రజాదారణ కరువై ఓటమి భయం మొదలైందని, బొంరాస్ పేట, దుద్యాల ప్రాంతాలలో ఆయన ప్రచారానికి జనాదారణ లేక సభలు వెలవెల బోయాయని అన్నారు. ఓటమి భయంతో రాయలసీమను తలపించేలా సర్జఖాన్ పేట గ్రామంలో మా కార్యకర్తలపై దాడులు చేయించారన్నారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర దర్నా చేస్తే రేవంత్ గుండాలు తమపై దాడులకు దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్నాథ్ రెడ్డి మా మామయ్య రఘునాథ్ రెడ్డి ఆయన ఇప్పుడు లేరని అన్నారు. అభివృద్ధి మరిచి హైదరాబాద్ కే పరిమితయ్యావని, అందుకే కోడంగల్ ప్రజలు మల్కాజిగిరి పంపారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం డీ సలీం, మున్సిపల్ చైర్మన్ శిరీష రాజేష్, మండల అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, బాలేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, మాజీ ఎంపీటీసీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

అల్లంపూర్‌ను అభివృద్ధి చేస్తాం

• ఆశీర్వాద సభలో సీఎం కే. చంద్రశేఖర రావు
• అభ్యర్థి విజయుడును గెలిపించాలి
• ఉన్నత కుటుంబంలోని వ్యక్తి ఎమ్మెల్సీ చల్లా



ఉండవల్లి : అల్లంపూర్ నియోజకవర్గాన్ని అన్నీ రంగాల్లోనూ అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. ఆదివారం అల్లంపూర్ నియోజకవర్గంలోని శాంతినగర్ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఆర్డీఎస్ డ్యామ్ పై బాంబులు వేస్తామంటే ఆనాడు బైరెడ్డి నేను ఆర్డీఎస్ బాంబులు వేస్తే సుంకేసుల బ్యారేజ్ పైన 100 బాములు వేసి పేల్చేస్తామని హెచ్చరించినట్లు తెలిపారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఆర్డీఎస్ అభివృద్ధి కోసం రూ.13 కోట్లు నిధులు మంజూరు చేసి పనులు పూర్తయిన వెంటనే సాగు నీటికి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు . కృష్ణ తుంగభద్రాల మధ్య ఉన్న నడిగడ్డ ఈ ప్రాంతం రైతాంగం కోసం మల్లమ్మ కుంట చిన్నోనిపల్లి రిజర్వాయర్ పనులు పూర్తి చేసి సాగునీటి సమస్య లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఉత్త కుమార్ రెడ్డి రైతుబంధు వద్దని , పీసీసీ అధ్యక్షులు రేవంత్ కరెంటు మూడు గంటలు సరిపోతుందని, 24 గంటలు వద్దని అంటున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మంచి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని, పేదల బాధలు కష్టాలు తెలిసిన వాడిగా ఉండి మీ సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. అందరికి అందుబాటులో ఉండి అల్లంపూర్ అభివృద్ధి కోసం బస్ డిపోను సాగునీటి సమస్య తదితర వంటి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి విజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ విజయుడు గెలిస్తే రాష్ట్రంలో మన ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అల్లంపూర్ అభివృద్ధి నీకోసం అహర్నిశలు శ్రమిస్తానని హామీ ఇచ్చారు. అల్లంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయుడిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు , నియోజవర్గ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

• మాజీ విద్యా శాఖ మంత్రి కర్ణాటక సుధాకర్



మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : సోనియా గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కర్ణాటక మాజీ విద్యా శాఖ మంత్రి సుధాకర్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి క్యాబినెట్ సమావేశంలోనే నాలుగు హామీలను అమలు చేయగా నిరుద్యోగ భృతి మరో రెండు నెలల్లో అమలు చేస్తామనిఅన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు జరిపిన ఒదునే తెలంగాణలోకర్ణాటక ఫలితాలు పునరావృతం అవుతాయని దీమా వ్యక్తం చేశారు. మహిళలకు , నిరుద్యోగులకు పెద్దపీట వేసి తమ చిత్తశుద్ధి చాటామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు పథకాలు అమలు చేసేలా ఒక సుదీర్ఘ ప్రణాళికను రూపొందించామన్నారు. సోనియా రాహుల్ బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి పారదర్శకత పాటిస్తామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమ పథకాల అమలు ఏమో కానీ బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆస్తులను మాత్రం పెంచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్కు సంపూర్ణ మద్దతు ఇస్తామని చెప్పిన కేసీఆర్ మాట తప్పడని అన్నారు. రెండు రాష్ట్రాలలో అధికారం కోల్పోయిన కాంగ్రెస్‌కు తెలంగాణలో అవకాశం ఇచ్చి సోనియా గాంధీకి కృతజ్ఞత చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కర్ణాటకలో 24 గంటల విద్యుత్ ఇస్తామని అక్కడ కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వలేదని గుర్తు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మాత్రం 24 గంటల ఉచిత విద్యుత్‌కు కట్టుబడి ఉందని అన్నారు. తెలంగాణ కర్ణాటక భౌగోళిక పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అన్నారు. కర్ణాటక మాదిరిగా 360 రోజులు అందుబాటులో ఉండే ముఖ్యమంత్రిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా ..

• చిట్టెం ఫర్నికా రెడ్డి

నారాయణపేటటౌన్ : నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం పర్ణికారెడ్డి కోయిల్‌కొండ మండలం నక్కవాని కుంట తండా వివిధ గ్రామాలలో ఆదివారం ఎన్నికలప్రచారంలో బాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పర్ణికారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు వాగ్దానం చేశారు. ఈ ఒక్కసా రి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తూ తూ.. మంత్రంగా పాత గోడకు పూ త గంధం మాదిరిగా గత ప్రభుత్వాలు చేశాయని , కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు గతంలో నిర్వహించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో గిరిజనులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని, సంక్షేమ పథకాలు అందలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. కోయిల్‌కొండ మండలం వింజ మూరు గ్రామం నుంచి బీజేపీ, బీఆర్ఎస్ నాయ కులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికినట్లు తెలిపారు. రాబోవు రోజులలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని దీమా వ్యక్తం చేశారు.ప్రజలు ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే రాష్ట్రంలో అభివృద్ధి ఫలాలు అందిస్తామని, అర్హులైన వారికి పింఛన్లు అందరికీ అందిస్తామని, రూ.500లకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని, రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



రాజాపూర్‌లో పోలింగ్ బూత్‌లను.. పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు



బాలానగర్ : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలకేంద్రంలో కేంద్ర ఎన్నికల సంఘం పరిశీ లకులు కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా రాష్ట్ర శాసనసభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులుగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ కుమార్ మిశ్రా ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండలంలోని 110,111, 112 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సదరు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలను పరిశీలించారు. అంతేకాక రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.